నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
సోమవారం 3 జూన్ 2024 పేజీలు 8
గుంటూరు పల్నాడు

రాష్ట్రంలో అధికారం ఏ పార్టీ కి దక్కుతుందో చెప్పడానికి ఎగ్జిట్ పోల్స్ తడబడ్డాయి. కొంతమేరకు గందరగోళాన్ని సృష్టించాయి. చివరికి రాజకీయాలు ఎలా మారాయంటే ఎగ్జిట్ పోల్స్ సంస్థలు కూడా పార్టీలను భుజాన వేసుకున్నట్లు వారు చెప్పిన సర్వేలను బట్టి తెలుస్తోంది. అనేక ఎగ్జిట్ పోల్ సంస్థలు ఏ శాస్త్రీయ బద్ధత ఆధారంగా సర్వేలు నిర్వహించారు అనే దానికి ఆధారాలు లేవనే చెప్పాలి. ఇక అధికారులు ఎవరిదో ఎగ్జిట్ పోల్స్ చెప్పాల్సింది చెప్పేసాయి. అయితే రాజకీయ పార్టీలు మాత్రం మాది గెలుపు అంటే మాది గెలుపు అంటూ ప్రచారం చేసుకుంటున్నాయి. వాస్తవ పరిస్థితులు తెలియాలంటే, అధికార పీఠం ఎవరిదో తెలుసుకోవాలంటే రేపటి వరకు ఆగాల్సిందే. మరో 24 గంటల్లో వాస్తవ ఫలితాలు రాబోతున్నాయి..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో




# ఓవర్ టూ...



ఏపీలో ఎవరిది అధికారం అంటే ఎగ్జిట్ పోల్స్ చెప్పాల్సింది చెప్పాయి. ఇది నచ్చేవారికి నచ్చుతుంది. లేని వారికి లేదు ఏపీలో ఎవరిది అధికారం అంటే ఎగ్జిట్ పోల్స్ చెప్పాల్సింది చెప్పాయి. ఇది నచ్చేవారికి నచ్చుతుంది. లేని వారికి లేదు. ఎందుకంటే ఓటమి అంత భయంకరం కాబట్టి. ఎవరికి సీట్లు ఓట్లు ఇస్తే వారు హ్యాపీగా ఫీల్ అవుతారు. ఎగ్జిట్ పోల్ అయినా మరేది అయినా ఎంతో కొంత జనం మూడ్ పసిగట్టకుండా ఉండలేవు ఎవరైనా ప్రజలను ఆధారం చేసుకునే రాజకీయం చేయాల్సి ఉంటుంది. అందువల్ల ఈ పోల్ సర్వేలు కూడా అక్కడ నుంచే వస్తాయి కాబట్టి నిజం ఎంత జీర్ణించుకోలేకపోయినా నమ్మాల్సి ఉంటుంది. కేవలం కొద్ది గంటలలో కౌంటింగ్ స్టార్ట్ అవుతుంది. ఏపీలో ఎవరిది అధికారంలో తెలుస్తుంది. మేధావులకు పట్టని సామాన్యుడి నాడి తొలి రౌండ్లలోనే మొగ్గు ఏమిటో తెలుస్తుంది. మంగళవారం

- భిన్న ఫలితాలు వెల్లడించిన ఎగ్జిట్ పోల్స్
- రాజకీయ పార్టీలతో అంట కాగుతున్న ఎగ్జిట్ సంస్థలు
- ఎగ్జిట్ పోల్ ఫలితాలపై విమర్శలు
- ఎగ్జిట్ పోల్స్ మిస్ అయిన కీలక ఓటింగ్

మధ్యాహ్నానికి దాదాపుగా పూర్తి ఫలితాల మీద కచ్చితమైన అంచనా వస్తుంది. ఈ నేపథ్యం నుంచి చూసినపుడు ఎగ్జిట్ పోల్స్ ఎందుకు అంటే కాస్త అటూ ఇటూ అయినా తమాయించుకోవడానికి అని భావించవచ్చు. లేదా కుడి ఎడమైతే ఎవరు ఏ ప్లేస్ లో సెటిల్ అవాలో కూడా కాస్త మానసికంగా ప్రిపేర్ కావడానికి ఈ రెండు రోజులు ఉపయోగపడతాయి. ఎవరు ఏ పొజిషన్ తీసుకోవాలి ఎక్కడ ఉండాలి అన్నది ప్రజలు నిర్ణయిస్తారు. వారు ఇచ్చిన తీర్పు ఈవీఎంలలో భద్రంగా ఉంది. కాబట్టి జనాలు ఇచ్చే తీర్పు కోసం ఎదురుచూడడం మిగతా 3వ పేజీలో

## కౌంటింగ్ రోజు వైకాపా
# కుట్రలను తిప్పికొట్టాలి
## చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



సార్వత్రిక ఎన్నికల్లో కూటమి తిరుగులేని విజయం సాధిస్తుందని తెలుగుదేశం అధినేత చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. విజయం కోసం తెదేపా, జనసేన, భాజపా నేతలు, కార్యకర్తలు మంచి సమన్వయంతో పనిచేశారని ప్రశంసించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరితో పాటు మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు బాగా కష్టపడ్డారన్నారు. ఆదివారం మధ్యాహ్నం కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులతో చంద్రబాబు కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో భాజపా నేతలు పురందేశ్వరి, అరుణ్ సింగ్, జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై నేతలకు పలు సూచనలు చేశారు. "ఎగ్జిట్ పోల్స్ అన్నీ రాష్ట్రంలో కూటమి విజయం వైపే మొగ్గు చూపాయి. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. ఓటమి భయంతో కౌంటింగ్‌పై వైకాపా అర్థం లేని ఆరోపణలు చేస్తోంది. ఇప్పటికే ఆ పార్టీ తమ ఓటమికి కారణాలు వెతుక్కునే పనిలో పడింది. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్‌పై ఈసీ ఇచ్చిన ఆదేశాలపైనా కోర్టుకు వెళ్లి కొర్రీలు పెట్టేందుకు యత్నించింది. కౌంటింగ్ రోజు కూడా అనేక అక్రమాలు, దాడులకు తెగబడే అవకాశం ఉంది. కూటమి ఏజెంట్లు, అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలి. కౌంటింగ్ ఏజెంట్లు, చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రానికి సమయానికి చేరుకోవాలి. అధికారులు నిబంధనలు మిగతా 3వ పేజీలో



## వినుకొండ
# ఈసారి ఎవరికి అండ

వినుకొండ నియోజకవర్గంలో ఈసారి ఆసక్తికరమైన పోరు నెలకొంది. ప్రస్తుతం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మధ్య రసవత్తర పోరు సాగింది. గెలుపు ఓటములపై ఎవరి ధీమా వారికి ఉంది. ఎన్నికల్లో ఇరు పార్టీ నాయకులు ఎత్తులకు పైఎత్తులు, వ్యూహ ప్రతి వ్యూహాలను రూపొందించుకొని ఎన్నికల బరిలో పోరాటం చేశారు. ఈ ఇద్దరు నేతల మధ్య ఎన్నికల ముందు ఆరోపణలు, ప్రత్యారోపణలతో మాటలు తూటాలు పేలాయి. గెలుపొందేందుకు సర్వ శక్తులు మోకరించి పోరాడారు. ఎంతో చరిత్ర కలిగిన ఈ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో ఎంతో ఆదర్శవంతమైన రాజకీయాలు నడిపి గెలుపొందిన నేతలను స్థానిక నాయకులు, ప్రజలు మననం చేసుకుంటున్నారు..

- పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- బొల్లా, జీవీల మధ్య ఆసక్తికరమైన పోరు
- చర్చోప చర్చలు చేస్తున్న ఓటర్లు
- గెలుపు ఓటములపై ఎవరి ధ్యేమా వారిదే
- గత నేతల ఆదర్శాన్ని గుర్తు చేసుకుంటున్న జనం

వినుకొండ నియోజకవర్గం 1951 సంవత్సరంలో ఆవిర్భవించింది. నాటి నుండి నేటి వరకు ఈ నియోజకవర్గం నుండి పలువురు ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహించారు. నాడు గెలుపొందిన వారి పనితీరు నీతి, నిజాయితీ గురించి పట్టణంలో పలువురు మిగతా 3వ పేజీలో

# UGC NET PAPER - I Teaching and Research Aptitude Previous Questions

**1.Which of the following set of statements best describes the nature and objectives of teaching ?Indicate your answer by selecting from the code.**
(a) Teaching and learning are integrally related.
(b) There is no difference between teaching and training.
(c) Concern of all teaching is to ensure some kind of transformation in students.
(d) All good teaching is formal in nature.
(e) A teacher is a senior person.
(f) Teaching is a social act whereas learning is a personal act.
Code :(1) (a), (b) and (d)
(2) (b), (c) and (e)
(3) (a), (c) and (f)
(4) (d), (e) and (f)

**2.Which of the following learner characteristics is highly related to effectiveness of teaching ?**
(1) Prior experience of the learner
(2) Educational status of the parents of the learner
(3) Peer groups of the learner
(4) Family size from which the learner comes.

**3.In the two sets given below Set - I indicates methods of teaching while Set-II provides the basic requiremen ts for success/effectiveness. Match the two sets and indicate your answerby choosing from the code :**
**Set - I** **Set - II**
(Method of teaching) (Basic require ments for success/effectiveness)
(a)Lecturing (i)Small step presenta tion with feedback provided
(b)Discussion in groups
(ii)Production of large number of ideas
(c)Brainstorming (iii)Content delivery in a lucid language
(d)Programmed Instructional (iv)Use of teaching-aidsprocedure (v)Theme based interaction among participants
Code : (a) (b) (c) (d)
(1) (i) (ii) (iii) (iv)
(2) (ii) (iii) (iv) (v)
(3) (iii) (v) (ii) (i)
(4) (iv) (ii) (i) (iii)

4. From the list of evaluation procedures given below identify those which will be called 'formative evaluation'. Indicate your answer by choosing from the code :
(a)A teacher awards grades to students after having transacted the course work.
(b)During interaction with students in the classroom, the teacher provides correctivefeedback.
(c)The teacher gives marks to students on a unit test.
(d)The teacher clarifies the doubts of students in the class itself.
(e)The overall performance of a students is reported to parents at every three monthsinterval.
(f)The learner's motivation is raised by the teacher through a question-answer session.
Code :(1) (a), (b) and (c)
(2) (b), (c) and (d)
(3) (a), (c) and (e)
(4) (b), (d) and (f)

**5.Assertion (A) :All teaching should aim at ensuring learning.**
**Reason (R) :All learning results from teaching.**
Choose the correct answer from the following code :
(1)Both (A) and (R) are true, and (R) is the correct explanation of (A).
(2)Both (A) and (R) are true, but (R) is not the correct explanation of (A).
(3)(A) is true, but (R) is false.(4)(A) is false, but (R) is true.

**6.There are two sets given below. Set - I specifies the types of research, while Set - II indicatestheir characteristics. Match the two and give your answer by selecting the appropriate code.**



Set - I Set - II
(Research types) (Characteristics)
(a)Fundamental research(i)Finding out the extent of perceived impact of anintervention
(b)Applied research(ii)Developing an effective explanation through theory-building
(c)Action research(iii)Improving an existing situation through use ofinterventions
(d)Evaluative research(iv)Exploring the possibility of a theory for use in varioussituations
(v)Enriching technological resources
Code :
(a) (b) (c) (d)
(1) (ii) (iv) (iii) (i)
(2) (v) (iv) (iii) (ii)
(3) (i) (ii) (iii) (iv)
(4) (ii) (iii) (iv) (v)

**7. Which of the sets of activities best indicate the cyclic nature of action research strategy ?**
(1) Reflect, Observe, Plan, Act
(2) Observe, Act, Reflect, Plan
(3) Act, Plan, Observe, Reflect
(4) Plan, Act, Observe, Reflect

**8.Which of the following sequences of research steps is nearer to scientific method ?**
(1)Suggested solution of the problem, Deducing the consequences of the solution, Perceivingthe problem situation, Location of the difficulty and testing the solutions.
(2)Perceiving the problem situation, Locating the actual problem and its definition,Hypothesizing, Deducing the consequences of the suggested solution and Testing thehypothesis in action.
(3)Defining a problem, Identifying the causes of the problem, Defining a population,Drawing a sample, Collecting data and Analysing results.
(4)Identifying the causal factors, Defining the problem, Developing a hypothesis, Selectinga sample, Collecting data and arriving at generalizations and Conclusions.

**9.The problem of 'research ethics' is concerned with which aspect of research activities ?**
(1)Following the prescribed format of a thesis
(2)Data analysis through qualitative or quantitative techniques
(3)Defining the population of research
(4)Evidence based research reporting

**10.In which of the following activities, potential for nurturing creative and critical thinking isrelatively greater**
(1) Preparing research summary
(2) Presenting a seminar paper
(3)Participation in research conference
(4) Participation in a workshop

**11.Which of the following set of statements best represents the nature and objective of teachingand learning ?**
(a)Teaching is like selling and learning is like buying.
(b)Teaching is a social act while learning is a personal act.
(c)Teaching implies learning whereas learning does not imply teaching.
(d)Teaching is a kind of delivery of knowledge while learning is like receiving it.
(e)Teaching is an interaction and is triadic in nature whereas learning is an activeengagement in a subject domain.
Code :
(1) (a), (d) and (e)
(2) (b), (c) and (e)
(3) (a), (b) and (c)
(4) (a), (b) and (d)

**12.From the list given below identify the learner characteristics which would facilitate teaching-learning system to become effective.**
Choose the correct code to indicate your answer.
(a)Prior experience of learner
(b)Learner's family lineage
(c)Aptitude of the learner
(d)Learner's stage of development
(e)Learner's food habits and hobbies
(f)Learner's religious affiliation
Code :(1) (a), (c) and (d)
(2) (d), (e) and (f)
(3) (a), (d) and (e)
(4) (b), (c) and (f)

**13.Assertion(A): All teaching implies learning.**
**Reason (R): Learning to be useful must be derived from teaching.**
Choose the correct answer from the following :
(1)Both (A) and (R) are true and (R) is the correct explanation of (A).
(2)Both (A) and (R) are true but (R) is not the correct explanation of (A).
(3)(A) is true, but (R) is false.
(4)(A) is false, but (R) is true.

**14.On the basis of summative tests, a teacher is interpreting his/her students, performance interms of their wellness life style evident in behaviour. This will be called :**
(1) Formative testing
(2) Continuous and comprehensive evaluation
(3) Norm - referenced testing
(4) Criterion - referenced testing

**15.Which one of the following is a key behaviour in effective teaching ?**
(1) Using student ideas and contribution
(2) Structuring
(3) Instructional variety
(4) Questioning

**16.Which of the following research types focuses on ameliorating the prevailing situations ?**
(1) Fundamental Research
(2) Applied Research
(3) Action Research
(4)Experimental Research

**Answers**
1. 3 2. 1 3. 3 4. 4 5. 3 6. 3
7. 4 8. 3 9. 4 10.4 11. 2 12. 1
13.3 14. 4 15. 3 16.3

# కౌంటింగ్ ముగిసే వరకు సమన్వయంగా ఉండాలి

## రూరల్ ఎస్సై కాంత్ కిరణ్



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ :** ఈనెల 3 తారీకు నుంచి 5 తారీకు వరకు బహిరంగ ప్రదేశాలలో షాపుల వద్ద ప్రజల ఎవరు గుమ్మికూడి ఉండరాదని రూరల్ ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రౌడీ షీటర్లకు, ట్రబుల్ మాంగర్ల్ కు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. యువత బైక్ ర్యాలీలకు, ఘర్షణలకు, గొడవలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని రూరల్ ఎస్సై క్రాంతి కిరణ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ఉన్నందువలన మంగళగిరి రూరల్ ప్రాంతాలలో 144 సెక్షన్ పోలీస్ 30 యాక్ట్ అమల్లో ఉన్నందువలన గ్రామాలలో, షాపుల వద్ద బహిరంగ ప్రదేశాలలో గుమి కూడటం మరియు విజయోత్సవ ర్యాలీలు, బాణాసంచా కాల్చడం, పూర్తిగా నిషేధించడం అయింది. గ్రామ ప్రజలందరూ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ వారికి సహకరించవలసిందిగా రూరల్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఇప్పటికే రూరల్ ప్రాంతాలలో అన్ని షాపులకు,నోటీసులు ఇవ్వడం జరిగింది. బహిరంగ ప్రదేశాలలో, ప్రధాన కూడలిలో జనాలు గుమి కూడారాదని రూరల్ ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు,కు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.వీరి మీద నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని రూరల్ ఎస్సై తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకుండా సమన్వయంగా ఉండాలని రౌడీషీటర్లను ట్రబుల్ మాంగర్లును రూరల్ ఎస్సై క్రాంతి కిరణ్ హెచ్చరించారు. పెట్రోల్ బంకులవారు బాటిల్స్ లో, లూజ్ పెట్రోల్ అమ్మవద్దని నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా మద్యం షాపులు మూసి వేయడం జరుగుతుందని, సభలు, విజయోత్సవ ర్యాలీలు బైక్ ర్యాలీలు 144 సెక్షన్ అమలులో ఉన్నందువలన పూర్తిగా నిషేధించడమైనదని రూరల్ ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపారు. కౌంటింగ్ ముగిసే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గొడవలు ఘర్షణలకు తావు లేకుండా ఉండాలని అలా లేని పక్షంలో క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రూరల్ ఎస్సై క్రాంతి కిరణ్ హెచ్చరించారు. ఎలక్షన్ రోజు ప్రశాంత వాతావరణంలో ఎలక్షన్ జరిగిందని అలాగే కౌంటింగ్ రోజు కూడా ప్రశాంత వాతావరణంలో జరగాలని రూరల్ ఎస్సై క్రాంతి కిరణ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఓవర్ టూ జూన్ ఫోర్త్ !

(మొదటి పేజీ తరువాయి)

మిగిలి ఉంది. అదే అసలైన అధికార ముద్ర అవుతుంది. ఏది ఏమైనా ఈసారి ఎన్నడూ లేనంతగా పోరు సాగింది. అది భీకరంగానే ఉంది. జనాలు కూడా అంతే తీరున రెస్పాండ్ అయ్యారు. భారీ ఎత్తున ఓటెత్తారు. దాంతోనే ఫలితం మీద ఒక అయోమయం ఏర్పడింది. అయితే రోజులు గడుస్తున్న కొద్దీ ఎంతో కొంత అంచనా చిక్కింది. ఎగ్జిట్ పోల్స్ లో అదే ప్రభావితం అయింది అని అంటున్నారు. రేపటి ఎగ్జాక్ట్ పోల్స్ వీటిని మ్యాచ్ చేస్తాయా లేదా అన్నది మాత్రం ఆసక్తికరమైన అంశంగానే ఉంది. ఓవర్ టూ జూన్ ఫోర్త్ అన్నదే ఇపుడు అందరి మాటగా ఉంది.

**ఎగ్జిట్ పోల్స్ మిస్ అయిన కీలక ఓటింగ్**

ఏపీలో గెలుపు దక్కేదెవరికి. ఎగ్జిట పోల్స్ వచ్చినా ఇంకా స్పష్టత రాలేదు. పార్టీల్లో సైతం ఎగ్జిట్ పోల్స్ పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పార్టీల అధినేతలు గెలుపు పైన ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఇక..ఎగ్జిట్ పోల్స్ అంచనాల్లో కీలక అంశాన్ని మిస్ అయ్యారంటూ కీలక అంశం తెర మీదకు వచ్చింది. ఎన్నికల్లో అధికారం డిసైడ్ చేసే అంశాన్ని గుర్తించ లేదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇదే ఆ పార్టీని అధికారానికి దగ్గర చేస్తుందనే విశ్లేషణలు మొదలయ్యాయి.

**వైసీపీకి సైలెంట్ ఓటింగ్**

ఏపీలో ఎన్నికల ఫలితాల పైన సర్వే సంస్థల ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెల్లడయ్యాయి. కొన్ని సంస్థలు వైసీపీకి అధికారం ఖాయమని తేల్చాయి. మరి కొన్ని సంస్థలు టీడీపీకి అనుకూలంగా అంచనాలను ప్రకటించాయి. ఈ సర్వే లెక్కల పైన వైసీపీ ముఖ్యనేత సజ్జల రామకృష్ణ రెడ్డి స్పందించారు. కీలక వ్యాఖ్యలు చేసారు. ఏపీలో సైలెంట్ ఓటింగ్ జరిగిందని చెప్పుకొచ్చారు. టీడీపీ నేతలు అధికారంలోకి వచ్చినట్లుగా ప్రచారం చేస్తున్నారని..కానీ, వైసీపీకి అనుకూలంగా సైలెంట్ ఓటింగ్ జరిగిందని వివరించారు. వైసీపీ గెలుపు ఖాయమని సజ్జల ధీమా వ్యక్తం చేసారు.

**సిక్కిం, అరుణాచల్‌లో నిజమైన యాక్సిస్ ఎగ్జిట్‌పోల్స్**

**పల్స్ అందని సర్వే సంస్థలు**

జాతీయ సర్వే సంస్థలు టార్గెట్‌గా బిజెపికి అనుకూలంగా ఎగ్జిట్ పోల్స్‌లో ఇచ్చినట్టు ఉందని సజ్జల అభిప్రాయపడ్డారు. ఒక్కో రాష్ట్రంలో సర్వే సంస్థలు తప్పుగా లెక్కలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. బీజేపీ కూటమిలో టీడీపీ ఉన్న కారణంగానే ఆ పార్టీకి వచ్చే సీట్ల సంఖ్యను పెంచినట్లుగా ఉందని అభిప్రాయపడ్డారు. ఏపీ మీద అవగాహన ఉన్న సర్వే సంస్థల అంచనాలు వైసీపీకి క్లియర్ గా ఉన్నాయని వివరించారు. కొన్ని అంశాల్లో ఎన్నికల సంఘం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటుందని విమర్శించారు. కౌంటింగ్ లో ప్రభావం చూపేందుకు ఎగ్జిట్ పోల్స్ ను టీడిపి కూటమి వాడుకుంటున్నట్టు కనిపిస్తుందని చెప్పారు. ఫలితాల్లో వైసీపీకి అనూహ్య స్థానాలు వస్తాయని సజ్జల విశ్వాసం వ్యక్తం చేసారు

**వైసీపీ గెలుపు పక్కా**

వైసీపీ కౌంటింగ్ ఏజెంట్లకు సజ్జల కీలక సూచనలు చేసారు. వైసీపీకి పడిన ప్రతీ ఓటు కౌంట్ అయ్యేలా చూడాలని నిర్దేశించారు. కౌంటింగ్ సందర్భంగా ప్రత్యర్థులు కుట్రలకు దిగే అవకాశం ఉందని..ఎక్కడా సంయమనం కోల్పోవద్దని సూచించారు. ప్రతీ క్షణం అప్రమత్తంగా ఉంటూ ఏ తప్పు జరిగినా అధికారులకు నివేదించాలని పేర్కొన్నారు. ఖచ్చితంగా వైసీపీ గెలుస్తుందని సజ్జల ధీమా వ్యక్తంచేసారు. వైసీపీకి గ్రామీణ ఓటర్లు, మహిళలు అండగా నిలిచారని.. ఎగ్జిట్ పోల్స్‌లో సంస్థలకు అంచనాలు సరిగ్గా అందలేదనే అభిప్రాయం వైసీపీ ముఖ్య నేతల్లో వ్యక్తం అవుతోంది. దీంతో.. జూన్ 4న కౌంటింగ్‌లో తమకు పూర్తిగా అనుకూల ఫలితాలు వస్తాయని వైసీపీ నేతలు నమ్మకంతో ఉన్నారు.

# కౌంటింగ్ రోజు వైకాపా కుట్రలను తిప్పికొట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

పాటించేలా కౌంటింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు పని చేయాలి. ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్‌ల నుంచి తీసుకొచ్చే సమయంలో అప్రమత్తంగా వ్యహరించాలి. పూర్తిస్థాయి ఫలితాలు వచ్చే వరకు ఎవరూ అశ్రద్ధ వహించొద్దు. కౌంటింగ్ పూర్తయ్యే వరకు ప్రతి ఏజెంట్ కౌంటింగ్ కేంద్రంలోనే ఉండాలి. ఆర్వో వద్ద డిక్లరేషన్ తీసుకున్న తర్వాతే అభ్యర్థులు కౌంటింగ్ గది నుండి బటయకు రావాలి"అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఏపీలోనూ 53 శాతం ఓట్లతో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందని భాజపా జనరల్ సెక్రటరీ అరుణ్ సింగ్ తేల్చి చెప్పారు. ఏపీలో కూటమికి 21 వరకు ఎంపీ సీట్లు వచ్చే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్స్‌లో వెల్లడైందన్నారు. ఓట్ల లెక్కింపులో అనుమానాలు ఉంటే రీకౌంటింగ్ అడిగాలని నేతలకు సూచించారు. ఓటమి భయంతో ఎన్నికల సమయంలో అల్లర్లకు పాల్పడిన వైకాపా.. లెక్కింపు సమయంలోనూ ఘర్షణకు దిగే అవకాశం ఉందని, ప్రతి అభ్యర్థి లీగల్ టీంను అందుబాటులో ఉంచుకోవాలని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సూచించారు.

# కౌంటింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు జాగ్రత్తగా ఉండాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కౌంటింగ్ వద్ద జాగ్రత్తగా ఉండాలని కూటమి గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ నశీర్ అన్నారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కౌంటింగ్ ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పెమ్మసాని శ్రీరత్న,డాక్టర్ ఉమాశంకర్,అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసిర్ మాట్లాడుతూ నాలుగవ తేదీ జరగబోయేటువంటి గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎన్నికల కౌంటింగ్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నందు జరుగుతున్నది కౌంటింగ్ ఏజెంట్లు అందరూ సకాలంలో హాజరు కావాలని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియలో పోస్టల్ బ్యాలెట్, ఈవీఎం కౌంటింగ్ లు జరుగుతాయని వీటిని కౌంటింగ్ ఏజెంట్లకు క్షుణ్ణంగా పరిశీలిస్తూ అభ్యర్థికి ఎన్ని ఓట్లు పడ్డాయో జాగ్రత్తగా చూసుకుని రాసుకోవాల్సిందిగా తెలిపారు. కౌంటింగ్ ఏజెంట్లు ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉండి ఈవీయంలో పోస్టల్ బ్యాలెట్ లలో ఏవైనా సాంకేతిక లోపాలు అవకతవకలు గాని గుర్తిస్తే వెంటనే రిటర్నింగ్ అధికారికి,మన పార్టీ చీఫ్ ఏజెంట్ కి గాని సమాచారం అందించాలని సూచించారు. కౌంటింగ్ సెంటర్ల వైసీపీ కార్యకర్తలు నాయకులు ఓటమి భయంతో అవాంఛనీయ సంఘటనలు సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి లెక్కింపుకు అంతరాయం కలిగించేలా ప్రయత్నిస్తారు కావున టిడిపి జనసేన బిజెపి, నాయకులు కార్యకర్తలు ప్రలోభ పడకుండా సమన్వయం పాటించి ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాగర్లమూడి శ్రీనివాస్, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్,దయారత్నం, హఫీజ్, బాబురావు, కొత్తూరు వెంకట్, శీను నాయక్, జమీర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# వినుకొండ ఈసారి ఎవరికి అండ..!

(మొదటి పేజీ తరువాయి)

చర్చించుకుంటున్నారు. ఈ సందర్భంగా నేటి పరిస్థితిని వివరిస్తూ పలువురి అంచనాలు. అనేక విధంగా ఉన్నాయి. 1952లో మద్రాసు రాష్ట్రంగా 1955 లో ఆంధ్ర రాష్ట్రం గా,1962 లో ఆంధ్రప్రదేశ్ ఉన్న వినుకొండ సెగ్మెంట్ కు ఎన్నికలు నిర్వహించారు. మొట్టమొదటి గా 1952 లో ఈ నియోజకవర్గంలో 65,185 మంది ఓటర్లు ఉన్నారు. ఈ ఓటర్లతోనే అప్పుడు నియోజకవర్గంలో ఎన్నికలు నిర్వహించారు.1952 నుంచి 2019 వరకు 67 సంవత్సరాల్లో 15 సార్లు ఎన్నికలు జరిగాయి.15 సార్లు జరిగిన ఎన్నికల్లో సిపిఐ పార్టీ మూడు దఫాలుగా గెలుపొందింది. సిపిఐ కి చెందిన పులుపుల శివయ్య రెండుసార్లు గెలుపొందగా అదే పార్టీకి చెందిన, గంగినేని వెంకటేశ్వరరావు ఒకసారి విజయం సాధించారు. ఈ నియోజకవర్గంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థులు ఐదు దఫాలుగా. గెలుపొందారు. ఈ పార్టీ నుంచి గెలుపొందిన వారిలో నలబోలు గోవిందరాజులు ఒకసారి, భవనం జయప్రద రెండు దఫాలు,, నన్నపనేని రాజకుమారి ,, మక్కెన మల్లిఖార్జునరావు ఒకసారి గెలుపొందారు. ఇక వినుకొండ నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడి నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థులు పలుసార్లు గెలిచిన చరిత్ర కూడా ఉంది. ఇండిపెండెంట్స్‌గా అవుదారి వెంకటేశ్వర్లు, గంగినేని వెంకటేశ్వరరావు, వీరపనేనియలమందరావులు ఉన్నారు. కాగా, తెలుగుదేశం పార్టీ మూడు దఫాలుగా ఇక్కడ గెలుపొందింది. పార్టీ నుంచి వీరపనేని యలమందరావు ఒకసారి జీవీ.ఆంజనేయులు రెండుసార్లు గెలుపొందారు. వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా బొల్లా బ్రహ్మనాయుడు 2019లో ఇక్కడి నుంచి పోటీ చేసి గెలుపొందారు. పులుపుల వెంకట శివయ్య, గంగినేని వెంకటేశ్వరరావు, భవనం జయప్రద లు 3 సార్లు పోటీ చేసి 2 సార్లు విజయం సాధించారు. అవుదారి వెంకటేశ్వర్లు 3 సార్లు పోటీ చేసి ఒకసారి ,రాజకుమారి రెండు సార్లు పోటీ చేసి ఒక దఫా , వీరపనేని యలమందరావు 3 సార్లు పోటీ చేసి 2 సార్లు, మక్కెన మల్లిఖార్జునరావు 2 సార్లు పోటీ చేసి 1 సారి, జీవీ.ఆంజనేయులు 3 సార్లు పోటీ చేసి 2 సార్లు, బొల్లా బ్రహ్మనాయుడు 2 సార్లు పోటీ చేసి 1 సారి విజయం సాధించారు.ఇప్పటి వరకు 3 సార్లు పోటీ చేసిన వారు పీ.శివయ్య, జీ.వెంకటేశ్వరరావు, బీ.జయప్రద, ఏ.వెంకటేశ్వరరావు, వీ.యలమంద రావు, జీవీ .ఆంజనేయులు, వీరిలో అవుదారి వెంకటేశ్వరరావు మినహాయించి మిగిలిన అందరూ 2 సార్లు విజయం సాధించారు. అయితే ప్రస్తుత సంవత్సరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున బొల్లా బ్రహ్మనాయుడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా జీవ ఆంజనేయులు పోటీ పడగా ఎవరు విజయం సాధిస్తారు అనే అంశంపై వినుకొండ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సాగుతున్నాయి అయితే జూన్ 4న వచ్చే ఫలితాలే కీలకం కానున్నాయి.

# చల్లని "మినరల్ వాటర్" చలివేంద్రం ప్రారంభం

**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్**



మంగళగిరి హాస్పటల్ రోడ్డులో మహేష్ క్లినిక్ వద్ద స్థానిక ఉమా యాదవ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కూలింగ్ మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. చలివేంద్రాన్ని ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ తాడిబోయిన మహేష్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం డాక్టర్ యాదవ్ మాట్లాడుతూ హాస్పటల్ రోడ్డులో నిత్యం ప్రజలతోపాటు దేవాలయానికి వచ్చే భక్తులతో రద్దీగా ఉంటుందని, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎండ తీవ్రతను బట్టి మజ్జిగను కూడా పంపిణీ చేస్తామన్నారు. భవిష్యత్తులో తమ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్గనైజేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముగిసిన కూచిపూడి వేసవి శిక్షణ శిబిరం

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్**



స్థానిక హిందూ కళాశాల ప్రాంగణంలో రుద్రకళాక్షేత్రం నాట్యాచార్యులు మాచిరాజు రాజేష్ ఆధ్వర్యంలో గత నలభై రోజులుగా నిర్వహిస్తున్న కూచిపూడి వేసవి శిక్షణ శిబిరం ఆదివారం అత్యంత కోలాహాలంగా ముగిసింది. ఈ శిబిరంలో దాదాపు 80 మంది విద్యార్థులు పలు కీర్తనలకు కూచిపూడి నృత్యాన్ని, పలు పాటలకు జానపద నృత్యాన్ని అభ్యసించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సంస్థ నిర్వాహకులు, నాట్యాచార్యులు మాచిరాజు రాజేష్ అధ్యక్షత వహించారు. సభలో అతిథులుగా హిందూ కళాశాల కార్యదర్శి సిహెచ్ రామకృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి కేఎస్ఆర్ కుటుంబరావు, వైస్ ప్రిన్సిపాల్ కే దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొని, విద్యార్థులకు ఆశీస్సులుఅందించి, ప్రశంస పత్రాలు అందజేశారు. సభ అనంతరం విద్యార్థుల ప్రదర్శించిన పలు నృత్యంశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

## ఆంజనేయ స్వామికి లక్ష మల్లెలార్చన

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్**



స్థానిక మారుతీనగర్ మారుతీ దేవాలయంలో హనుమత్ జయంతి సందర్భంగా ఆదివారం స్వామికి లక్ష మల్లెలార్చన జరిగింది. స్వామి మూల విరాట్‌కు మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, నాగవల్లి దళార్చన, అప్పాలతో స్వామి అలంకరణ, సామూహిక 108 పర్యాయాలు హనుమాన్ చాలీసా పారాయణం జరిగాయి. సాయంత్రం స్వామికి లక్షమల్లెలార్చన నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ కమిటి కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** గ్రామ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామ మాజీ ఉపసర్పంచ్ వంగా నవీన్ రెడ్డి సూచించారు. గ్రామంలో ఆదివారం భయ్యా ఈ.ఎన్.టి అండ్ కంటి వైద్యశాల, నవీన్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ భయ్యా శ్వేత పలువురుకి కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరం అయిన వారికి కళ్ళజోళ్ళు వాడాలని సూచించారు. కొందరికి కంటి శాస్త్ర చికిత్సలు అవసరమని వివరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలు అదృశ్యం



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ :** మంగళగిరి ద్వారకా నగర్‌కు చెందిన నల్లగొర్ల సంపూర్ణ అనే 60 సంవత్సరాల వృద్ధ మహిళ అదృశ్యమైనట్టు ఆమె భర్త నల్లగొర్ల శివయ్య శనివారం రాత్రి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంపూర్ణ మతిస్థిమితం లేకపోవడంతో శనివారం ఉదయం 11గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లిందని, ఎరుపు రంగు శరీర ఛాయ, పచ్చ రంగు చీర ధరించిన సంపూర్ణ ఆచూకీ తెలిసినవారు పోలీసులకు కానీ, 90 10 134316 అనే సెల్ నెంబర్‌కు కానీ తెలియజేయగలరని భర్త శివయ్య కోరుతున్నాడు.

# అభయ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో అన్నదానం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న వేద సీడ్స్ ఈడి తులసి ధర్మ చరణ్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



కొత్తపేటలోని పోతురాజువారి చౌక్ వద్ద గల శ్రీ అభయ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో హనుమాన్ జన్మదిన మహోత్సవాలు ఘనంగా ముగిసాయి. మే 28 నుండి జూన్ 1 వరకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు భారీ అన్నదానం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మ చరణ్ ముఖ్య అతిధిగా హాజరై, పూజా కార్యక్రమంలో పాల్గొని, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మ చరణ్ మాట్లాడుతూ భక్తులకు ఈ వీరాంజనేయ స్వామి వారి దేవాలయం కొంగు బంగారమని, వారు తపపెట్టే పనులు విజయవంతం అయ్యేలా స్వామి వారి అనుగ్రహం ఎప్పుడు ఉంటుందని అందరి నమ్మకమని తెలిపారు. స్థానికంగా హనుమాన్ జయంతి వేడుకలు ప్రతిచోట ఘనంగా నిర్వహిస్తున్నారని, ఇందుకు ఆయా దేవాలయాల కమిటీల ఏర్పాట్లు చాలా బాగున్నాయని కొనియాడారు. నగరంలోని బాగా ప్రాచుర్యం పొందిన చిన్న, చిన్న దేవాలయాలను అందరూ అభివృద్ధి చేసుకోవాలని, అందుకు అవసరాలకు తగ్గట్టు తోచిన ఆర్థిక సాయాన్ని అందచేసి తోడ్పాటు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 2500 మందికి పైగా భక్తులు పాల్గొన్నారని, ప్రశాంత వాతావరణంలో ఈ కార్యక్రమాని నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను ధర్మ చరణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్, కార్పొరేటర్ పోతురాజు సమత, ఆలయ ధర్మకర్తలు డాక్టర్ పోతురాజు శ్రీనివాసరావు, పోతురాజు రామకృష్ణ ,కిషోర్ బాబు, తోట రంగారావు, తేలప్రోలు వెంకట్రావు, గాజుల సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ఓట్ల లెక్కింపుపై సీఈవో ముకేశ్‌కుమార్ మీనా సమీక్ష

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



రాష్ట్రంలో ఈ నెల 4న చేపట్టనున్న ఎన్నికల ఓట్ల లెక్కింపుపై ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్‌కుమార్ మీనా ఆదివారం సమీక్ష నిర్వహించారు. సచివాలయం నుంచి రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన.. కచ్చితమైన ఫలితాలను త్వరితగతిన ప్రకటించేందుకు జిల్లాల వారీగా చేస్తున్న ముందస్తు ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్, పోస్టల్ బ్యాలట్ల లెక్కింపు, ఈవీఎంలలో పోలైన ఓట్ల లెక్కింపునకు చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. రౌండ్ల వారీగా ఫలితాల ట్యాబులేషన్, ఎన్‌కోర్‌లో ఫీడ్ చేయడం, అందుకు అవసరమైన ఐటీ సిస్టంల ఏర్పాటుపై సీఈవో పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత ఈవీఎంలను సీల్ చేసే విధానంపై అవగాహన, స్టేట్యూటరీ నివేదిక, రౌండ్ వైజ్ నివేదికలు పంపించేందుకు ప్రత్యేక బృందం ఏర్పాటు, ఈ నెల 8వ తేదీ లోపు నివేదించాల్సిన ఇండెక్స్ కార్డు రూపొందించే విధానంపై సూచనలు చేశారు. మూడంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు, తదితర అంశాలపై జిల్లాల వారీగా ఎన్నికల అధికారులతో సీఈవో సమీక్షించారు.

## కౌంటింగ్ రోజు జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఆంక్షలు



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లాలో జూన్ 4 తేదీన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా గుంటూరు పట్టణం, గుంటూరు జిల్లా పరిధిలో ట్రాఫిక్ మళ్ళిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఈ నెల 3 వ తేదీ రాత్రి 10 గంటల నుంచి జరుగునని గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి ఐపిఎస్ గారు తెలిపారు. ఈనెల 3 వ తేదీ రాత్రి 10 గంటల నుంచి 4 వ తేదీ కౌంటింగ్ పూర్తయ్యే వరకు గుంటూరు నుండి విజయవాడ వైపు వెళ్ళు భారీ మరియు మద్యతరహ రవాణా వాహనముల రాకపోకలు ఈ విధంగా మళ్లిస్తున్నట్లు సూచించారు. గుంటూరు నుంచి విజయవాడ వైపు వెళ్ళు వాహనాలు బుడంపాడు జంక్షన్ వద్ద హైవే దిగి తెనాలి, వేమూరు, కొల్లూరు, వెల్లటూరు జంక్షన్, పెనుమూడి బ్రిడ్జ్, అవనిగడ్డ , పామూరు %-% గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా వెళ్లవలెను. (ఇరువైపులా). చిలకలూరిపేట నుంచి బాపట్ల వైపు వెళ్ళు వాహనాలు ను బోయపాలెం, ప్రత్తిపాడు మీదుగా బాపట్ల వైపు వెళ్లవలెను. గుంటూరు నుంచి విజయవాడ వైపు వెళ్ళు హెవీ వాహనాలు హై వే లోనికి అనుమతించబోమని తెలిపారు. గుంటూరు నుంచి హైదరాబాద్ వైపు వెళ్ళు వాహనాలు ను పేరేచర్ల జంక్షన్ నుంచి సత్తెనపల్లి, పిడుగురాళ్ల మీదుగా హైదరాబాద్ వైపు వెళ్లవలెను. విజయవాడ వైపు అనుమతించబడవు. చిలకలూరి పేట వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్ళుటకు వచ్చే వాహనాలు చిలకలూరి పేట వై జంక్షన్ (గుంటూరు) నుండి చుట్టుగుంట, పేరేచర్ల మీదుగా వెల్లవలెను. మంగళగిరి వైపు నుండి విజయవాడ వెళ్ళు వాహనాలు రేవేంద్ర పాడు జంక్షన్ మీదగా తెనాలి, బట్టిప్రోలు, పెనుమూడి ఫ్లై ఓవర్ మీదగా విజయవాడ వైపు వెళ్లవలెను. అత్యవసర వాహనాలు మరియు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కౌంటింగ్ నిమిత్తం వెళ్లే అన్ని వాహనాలను ఏ దారి నుంచి అయినా అనుమతించబడును అని ఎస్పీ తెలిపారు.

## ఘనంగా హనుమాన్ శోభాయత్ర



**లాలుపురం (గుంటూరు రూరల్), మేజర్ న్యూస్ :** గుంటూరు రూరల్ మండలం లాలు పురం గ్రామం లో ఆదివారం హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారి శోభాయాత్ర రథోత్సవం ఘనంగా జరిగింది. జైశ్రీరామ్... జై హనుమాన్... అంటూ భక్తులు పరవశించిపోయారు. లాలుపురం పాటిమీద ఆంజనేయస్వామి ఆలయం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. చిన్నారుల కోలాటం, టపాసులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వామివారి కాషాయపు జెండాలు పట్టుకొని యువత ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.

## 3 రోజుల పాటు మద్యం దుకాణాలు బంద్

### ఆదేశాలు జారీ చేసిన ఎన్నికల సంఘం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు మూసివేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో మద్యం విక్రయాలపై ఈసీ నిషేదం విధించింది. జూన్ 3, 4, 5 తేదీల్లో వరుసగా మూడు రోజులు మద్యం దుకాణాలు తెరుచుకోవని తెలియడంతో మందుబాబులు షాపుల వద్ద క్యూ కట్టారు. ముందుగానే తమ ఇళ్లలో కొద్ది పాటి స్టాక్ పెట్టుకోవడానికి వైన్ షాప్‌ల వద్ద ఎగబడ్డారు. దీంతో విశాఖలోని పలు దుకాణాలు మద్యం ప్రియులతో రద్దీగా కనిపించాయి. తిరిగి మళ్లీ ఆరో తేదీ ఉదయం వైన్ షాపులు తెరుచుకుంటాయి.

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్యప్రదర్శన

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్**

స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై రాధామాధవ రసరంజని ఆధ్వర్యంలో 309వ నెలనెల వెన్నెల సందర్భంగా ఆదివారం జరిగిన కూచిపూడి నృత్యప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. తొలుత ఆలయకమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 40మంది రాధామాధవ విద్యార్థులు గణపతి నృత్యం, కృష్ణం కలయ సఖి సుందరం, బ్రహ్మాంజలి, శివ స్తుతి, శంభో శంభో, శివపాద మంజీర నాదం, తిల్లాన తదితర కీర్తనలకు కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమాన్ని సంస్థ ఆలయ కార్యదర్శి నాట్యాచార్య యస్.కె. ఖలీల్ పర్యవేక్షించారు.



# కారంపూడిలో

- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి
- పత్తలేని వాటర్ సప్లై సిబ్బంది
- మోటర్లు రిపేర్ వచ్చిన చేసే దిక్కు లేదా
- అధికారుల నిర్లక్ష్యంతోనే నీటి కష్టాలు

# ఐదు రోజులుగా నీటి కష్టాలు

కారంపూడి, మేజర్‌న్యూస్
అసలే వేసవి కాలం అయినప్పటికీ కారంపూడి పంచాయతీలో రక్షిత మంచినీటి పథకం ద్వారా గతా ఐదు రోజుల నుంచి నీరు విడుదల కాకా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇంత జరుగుతున్న సమస్యను పరిష్కరించడంలో ఇక్కడ పంచాయతీ కార్యదర్శి పూర్తిగా విఫలం అయ్యారని ప్రజలు చర్చించుకుంటున్నారు. మరోపక్క పంచాయతీలో పనిచేసే వాటర్ స్కీమ్ సిబ్బంది పత్త లేకుండా పోయారు. ఇక్కడ మోటార్లు రిపేర్ వచ్చాయని కొంతమంది చెప్తుంటే కనీసం రిపేర్లు చేపించడానికి పంచాయతీ అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదు ఐదు రోజుల నుంచి గ్రామంలో నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కనీసం వారి గోడు పట్టించుకునేవారే లేరంటే పేరుకు మేజర్ పంచాయతీ అయినా పనులలో మాత్రం మైనర్ పంచాయతీని తలపిస్తుంది. ఇక్కడ పనిచేసే పంచాయతీ కార్యదర్శి కనీసం ప్రజలకు అందుబాటులో ఉండరు అనే విమర్శలు కూడా పూర్తిగా వినిపిస్తున్నాయి. కనీసం పాలకవర్గం కూడా పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇంత జరుగుతున్న పై అధికారులు సైతం నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతఅధికారులు జోక్యం చేసుకొని కారంపూడి ప్రజల నీటి కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

## శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తే కఠిన చర్యలు



శావల్యాపురం, మేజర్‌న్యూస్
మండలంలోని కొత్తలూరు,తుమ్మలకుంట గ్రామాల్లో పోలీసులు ఆదివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.గ్రామాలలో144 సెక్షన్ అమలులో ఉన్న కారణంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిడ్డమైన భద్రత ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు.గ్రామాలలో ప్రజలకు కౌన్సిలింగ్ ఇచ్చారు.ప్రస్తుతం 144 సెక్షన్ అమలులో ఉన్నందున యువత తగాదాల జోలికి వెళ్లవద్దని,కేసు నమోదైతే భవిష్యత్తుకే ఇబ్బంది అని హెచ్చరించారు. అందరూ స్నేహపూరిత వాతావర ణంలో మెలగాలని సూచించారు.గ్రామాల్లో గొడవలకు దిగితే చట్టపర చర్యలను ఎదు ర్కోవాల్సి ఉంటుందని వారు హెచ్చరికలు జారీ చేశారు.కౌంటింగ్ రోజు,మరుసటి రోజు ఎటువంటి బానా సంచే పేల్చడానికి గాని,ర్యాలీలకు గాని పర్మిషన్ లేదన్నారు.

## విజయపురి సౌత్ లో 144 సెక్షన్ అమలు



విజయపురి సౌత్, మేజర్‌న్యూస్
మాచర్ల మండలంలోని విజయపురి సౌత్ గ్రామంలో 2024 మే 13 నా జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలను జూన్ నాలుగున ఎన్నికల ఫలితాల విడుదల కానున్న సందర్భంగా మే 13న మాచర్ల నియోజకవర్గంలో ఎన్నికల రోజు జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని పల్నాడు జిల్లా ఎస్పీ మల్లికా ఖర్గే ఆదేశాల మేరకు నిన్న సాయంత్రం అనగా 01.06. 2024 సాయంత్రం ఐదు గంటల నుండి గ్రామంలో మాచర్ల రూరల్ సీఐ కే. సురేష్, విజయపురి సౌత్ ఎస్సై పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో నిన్న సాయంత్రం నుండి 144 సెక్షన్ లో భాగంగా దుకాణాలను బంద్ చేయించారు. ఈ నిబంధన 05.06.2024 సాయంత్రం ఐదు గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ప్రజలు రోడ్ల పైన గుంపులు గుంపులుగా తిరగకూడదని దుకాణాలు ఎవరు తెరవకూడదని ఆదేశించారు. ఎవరైనా పోలీసు వారి ఆజ్ఞను దిక్కరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## మండలంలో పూర్తిగా 144 సెక్షన్ అమలు

ఈపూరు, మేజర్‌న్యూస్
మండలంలోని వివిధ గ్రామాల్లో ఓట్ల లెక్కింపు సందర్భంగా షాపులన్నీ మూతపడినాయి.గ్రామాల్లోని ప్రధాని వీదులన్నీ నిర్మానుషంగా మారాయి.ప్రధాన గ్రామాలయిన ముప్పాళ్ళ, కొచ్చర్ల,కొండ్ర ముట్ల, ఈపూరు, తదితర గ్రామాల్లో వీధులన్నీ నిర్మానుషంగా మారాయి. షాపులన్నీ పోలీసులు దగ్గరుండి మూయించారు.ఎవరైనా రూల్స్ ని అతిక్రమించి గ్రామాల్లో అల్లర్లకు పాలు పడితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రశాంతంవాతా వరణం లో వున్న గ్రామాలలో అల్లర్ల సృష్టించి ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.గొడవలకు వెళ్లి జీవితాలను నాశనం చేసుకోకూడదని ఎస్ ఐ ఎస్ కె మహమ్మద్ ఫిరోజ్ అన్నారు.ఈనెల 5వ తేదీ వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది కనుక ఎవరు కూడా షాపులను తెరవద్దని గుంపులుగా తిరగవద్దు అని,ర్యాలీలకు బాణాసంచా కాల్చడానికి కూడా ఎటువంటి అనుమతులు లేవు అన్నారు.



# ప్రజల్లో వైసీపీపై ఉన్న కసి ఎన్నికల ఫలితాల్లో కనిపిస్తోంది: జీవీ

వినుకొండ, మేజర్‌న్యూస్
రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో వైసీపీ,ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మీద ఉన్న వ్యతిరేకత ఎన్నికల ఫలితాల్లో కనిపిస్తోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు.ఈసందర్భంగా ఆయన మాట్టాడుతూ ఇప్పటివరకు వెల్లడైన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు అన్నీ ఒక సంకేతం మాత్రమే అని అన్నారు.నాలుగో తారీకు అసలు ఫలితాలు వెలువడినప్పుడు వైకాపా కళ్లు బైర్లు కమ్మడం,ఆ పార్టీ భూస్థాపిత కావడం ఖాయమన్నారు.రాష్ట్రంలో కూటమి150కి పైగా అసెంబ్లీ స్థానాలో,20కి పైగా లోక్‌సభ స్థానాలలో విజయ కేతనం ఎగరవేయనుందనీ ఆయన ధీమా వ్యక్తం చేశారు.జూన్ నాలుగున రాబోతున్నవి ఎన్నికల ఫలితాలే కాక రాష్ట్ర భవిష్యత్ కోసం ప్రజలంతా రాసిన శాసనంగా అభివర్ణిస్తున్నానన్నారు.వైసీపీ అయిదేళ్ల పరిపాలన,ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అరాచకాలు,దుర్మార్గాల పట్ల ప్రజలు ఎంతగా విసిగి పోయారో ఎగ్జిట్ పోల్ ఫలితాలు కూడా స్పష్టం చేశాయన్నారు.రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు సైకో ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని తరిమి కొట్టి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలనే ప్రజలందరు కృతనిశ్చయంతో ఓట్లేశారన్నది స్పష్టంగా అర్థం అవుతుందన్నారు.అయిదేళ్ల నరకం నుంచి మార్పుకోరుతూ యువతరం నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్క వర్గం వారు తెలుగుదేశం కూటమివైపు నిలవబట్టే కనీ వినీ ఎరగని విజయం సాధించబోతున్నా మనీ పునరుద్ఘాటించారు.అయిదేళ్లలో అన్నివిధాల గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్ట గలిగిన శక్తి సామర్థ్యాలు,దార్శనికత చంద్రబాబుకే ఉందని ప్రజలు నమ్మారనడానికి రానున్న ఫలితాలే తిరుగులేని నిదర్శనమన్నారు.పోలవరం,అమరావతి పూర్తి కావాలన్నా,యువతకు ఉద్యోగం,అన్నివర్గాలకి సంక్షేమం



తెలుగుదేశంతో సాధ్యమని ఈ స్థాయి మద్దతిచ్చారని తెలిపారు.హెూరాహెూరీగా సాగిన ఈ ఎన్నికల ద్వారా చంద్రబాబు పోరాట స్ఫూర్తిని యావత్ దేశం మరొక్కసారి గమనించిందన్నారు.జగన్ అరాచక,ఆటవిక పాలన,ప్రతిపక్షాలపై అన్నిరకాల దాడులని తట్టుకుంటూ చంద్రబాబు రాష్ట్రం,ప్రజల కోసం,వయసు,ఆరోగ్యం కూడా లెక్కచేయకుండా కురుక్షేత్ర యుద్ధమే చేశారన్నారు.తప్పుడు కేసులు పెట్టి ఆయన్ను 50రోజులకు పైగా జైల్లో అక్రమ నిర్భంధం చేసినా ప్రజల కోసం పంటి బిగువున భరించారని,ఇప్పుడు అన్నింటికీ అసలు,వడ్డీ కలిపి తిరిగి చెల్లించేసే సమయం వచ్చిందనీ స్పష్టం చేశారు.ఫలితాలపై సర్వేలన్నీ చూస్తే చంద్రబాబు అనుభవం,పవన్,లోకేష్‌ల యువ నాయకత్వం,బాధ్యత, అంకితభావం కలిగిన నాయకులు కావాలని ప్రజల తీర్పులో స్పష్టంగా చెప్పారన్నారు.ఇదే సమయంలో వినుకొండ నియోజవర్గంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కబ్జాలకు కాలం చెల్లిందనీ పేర్కొన్నారు.నియోజకవర్గం చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే బొల్లాపై విజయం సాధించబోతున్నామని ధీమాగా తెలిపారు.

# ఇదేనా ప్రజాస్వామ్యం






వినుకొండ మేజర్ న్యూస్: జిల్లా మొత్తం ఎన్నికలు జరిగిన తరువాత పరిణామాల దృశ్య పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు. 144 సెక్షన్ అమల్లో ఉండగా మద్యం దుకాణాలు మాత్రం ఉదయం 6 గంటలకు తెరుసుకోవడం తో ప్రజలు ఆశ్చర్యానికి లోనవుతున్నారు.ఎస్పీ ఆదేశాలంటూ చిన్న చిన్న బడ్డీ కోట్లు సహితం పోలీసులు మూయించి వేశారు.మద్యం దుకాణాలకు మాత్రం ఎలా ఎసులుబాటు ఇచ్చారని కొందరు గుసగుసలు వినిపిస్తున్నారు. 144 సెక్షన్ మద్యం దుకాణాలకు వర్తించదా అని అనుకొనుచున్నారు.గొడవలు జరిగేదే మద్యం షాపుల దగ్గర కాగా చిన్న చిన్న బడ్డీ కోట్లు మూయించి మద్యం దుకాణం ఎందుకు పట్టించుకోవడంలేదని అనుకొనుచున్నారు. చిల్లర కొట్టు లకు,టీ దుకాణాలకు, హోటల్స్ కు వర్తించిన 144 సెక్షన్ బారు మద్యం షాపులకు వర్తించదా..? అని ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

# టీడీపీ గెలుపు కోసం మొక్కలు తీర్చుకున్న నాయకులు





స్థానిక ఏనుగు పాలెం రోడ్డు లో గల అంకమ్మతల్లి దేవాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకుల అగ్రికల్చర్ మార్కెటింగ్ డైరెక్టర్ అయినా తన్నీ రు ఆంజనేయులు,కుటుంబ సభ్యులతో కలసి ఎన్నికల ఫలితాలలో టీడీపీ అభ్యర్థి జీవి ఆంజనేయులు భారీ మెజారిటీతో విజయం సాధించాలని ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తన్నీరు ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి పార్టీ అధికారంలోకి రావాలని రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయాలని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించామని ఆయన తెలిపారు.అలానే ఆలయ ఆవరణలో మోకాళ్లపై నిలబడి మొక్కలు తీర్చుకున్నారు.

-మేజర్‌న్యూస్, వినుకొండ

# ట్రాఫిక్ మళ్లింపు

పల్నాడు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ జూన్ 4 వ తేదీన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా, కౌంటింగ్ కేంద్రం వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించుటకు గాను నరసరావుపేట నగరం నుండి వినుకొండ వైపు వెళ్ళు ట్రాఫిక్ ను ఈ క్రింద సూచించిన విధంగా మళ్లింపు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

ఈ ట్రాఫిక్ మళ్లింపు ది.03-06-2024 తేదీ రాత్రి 10.00 గంటల నుంచి జరుగునని పల్నాడు జిల్లా ఎస్పీ తెలిపారు.

ది. 03.06.2024 రాత్రి 10.00 గంటల నుంచి ది 04-06-2024 తేదీ కౌంటింగ్ పూర్తి అగునంత వరకు నరసరావుపేట నుండి వినుకొండ వైపు వెళ్ళు భారీ మరియు మధ్యతరహా రవాణా వాహనముల రాకపోకలు మళ్లింపులు:

నరసరావు పేట నుంచి వినుకొండ వైపు వెళ్ళు వాహనాలు స్టేషన్ రోడ్,లింగం గుంట్ల ,ఇక్కుర్రు, రొంపిచర్ల క్రాస్ రోడ్ మీదుగా అద్దంకి నర్కెట్ పల్లి హైవే మీదుగా సంతమగులూరు క్రాస్ రోడ్ మీదుగా వెళ్లవలెను. అదే విధంగా నరసరావుపేట నుండి ఒంగోలు వెళ్ళు భారీ, మధ్య తరహా రవాణా వాహనాలు నరసరావుపేట నుంచి చిలకలూరిపేట మీదుగా వెళ్లి హైవే మీదుగా ఒంగోలు వెళ్లవలెను.ఎట్టి పరిస్థితుల్లో వినుకొండ రోడ్డు వైపు ఉప్పలపాడు, పెట్లూరివారిపాలెం గ్రామాల మీదుగా వాహనాలు అనుమతించబడవు.

అత్యవసర వాహనాలు మరియు %జీమీఖ% కి కౌంటింగ్ నిమిత్తం వెళ్ళు వాహనాలను ఏ మార్గం ద్వారా అయినా అనుమతించబడును.అదేవిధంగా కౌంటింగ్ సెంటర్ వద్ద, పరిసర ప్రాంతాలలో అణువణువు సీసీ కెమెరాల నిఘాలో ఉన్నదని చుట్టుపక్క ప్రదేశాలలో పోలీసు డ్రోన్ల తో నిఘా ఏర్పాటు చేసి ఉన్నాము.కౌంటింగ్ కు వచ్చు ఏజెంట్లు అందరూ తప్పనిసరిగా వారికి ఇచ్చిన ఐడీ కార్డులను తీసుకురావాలి.కౌంటింగ్ కి వచ్చు వాహనాలు నిర్ణీత పోలీసు వారు సూచించిన ప్రదేశంలో పార్క్ చేసి రావలెను.కౌంటింగ్ కు వచ్చు ఏజెంట్లు ఎవరి వాహనాలు వారే డ్రైవ్ చేసుకొని రావలెను డ్రైవర్ అని లోనికి పంపరు.కౌంటింగ్ కేంద్రం లోకి ఏజెంట్లకు సెల్



ఫోన్స్ అనుమతించబడవు. కౌంటింగ్ కేంద్రం వద్ద భారీ సంఖ్యలో రాష్ట్ర పోలీసులు, రాష్ట్ర ప్రత్యేక పోలీసు బలగాలు,కేంద్ర సాయుధ బలగాలు తో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగినది. కౌంటింగ్ సందర్భంగా జిల్లాలో అంతర్ జిల్లా చెక్ పోస్ట్ లు,అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు చేస్తున్నాము ఏ అసాంఘిక కార్యక్రమమైన తారాసపడిన అట్టివారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాము.

అదేవిధంగా నరసరావుపేట టౌన్ లోకి కౌంటింగ్ రోజున బయట ప్రాంత వ్యక్తులు ఎవరుకి అనుమతి లేదు.

జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ఎక్కడ కూడా ముగ్గురు కంటే ఎక్కువ మంది గుమికూడరాదు.

జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు బయటకు రాకుండా తమ ఇళ్లలోనే ఉండి ఫలితాలను టీవీలో చూడవలెను.

రాజకీయ పార్టీల మధ్య గొడవలను , విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన సామాజిక మాధ్యమాల ద్వారా అటువంటి వాటిని ప్రచారం చేసిన అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడును.

కౌంటింగ్ తర్వాత ఫలితాలు అనంతరం విజయోత్సవ ర్యాలీలకు, బాణాసంచాలు కాల్చుటకు, సభలు నిర్వహించుటకు,%ఇజీ% లు పెట్టి ఊరేగింపులు చేయుటకు పర్మిషన్ లేదు అలా చేసిన ఎడల అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడును.

కౌంటింగ్ ప్రశాంతంగా జరుగుటకు జిల్లాలో శాంతిభద్రతలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండుటకు ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీసు వారి ముందస్తు సూచనలు పాటించవలనని కోరడమైనది.

– జిల్లా పోలీసు కార్యాలయం,
పల్నాడు జిల్లా.

# విద్య, ఉద్యోగ సమాచారం



**ఏపీ పాలిసెట్ 2024 కౌన్సెలింగ్ షెడ్యూల్**

ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు సంబంధించి కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది. ఈ షెడ్యూల్ ప్రకారం మే 23 న కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం అయింది. ధ్రువపత్రాల పరిశీలన మే 27 నుంచి జూన్ 3 వరకు చేపడతారు. మే 31 నుంచి జూన్ 5వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల ఎంపికకకు అవకాశం కల్పించారు. జూన్ 7న సీట్ల కేటాయింపు ఉంటుంది. జూన్ 10 నుంచి 14 వరకు విద్యార్థులు సీట్లు పొందిన కాలేజీల్లో ప్రవేశాలు పొందాలి. విద్యార్థులు సీటు పొందిన కాలేజీల్లో వ్యక్తిగతంగా లేదంటే ఆన్‌లైన్ విధానం ద్వారా రిపోర్టు చేయాల్సి ఉంటుంది. జూన్ 10 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీలు మొత్తం 267 ఉన్నాయి. వాటిల్లో మొత్తం 82,870 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

**తెలంగాణ ఈసెట్ 2024 కౌన్సెలింగ్ తేదీలు....**

మొత్తం రెండు దశల్లో ఈ సెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ జరుగుతుంది. తొలిదశ కౌన్సెలింగ్ జూన్ 8వ తేదీ నుంచి ప్రారంభం అవుతుంది. 11వ తేదీ వరకు అభ్యర్థులు స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉంటుంది.

- తొలి విడతలో స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులకు జూన్ 10వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు.
- జూన్ 10 నుంచి 14వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం ఉంటుంది.
- జూన్ 18వ తేదీన ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు ఉంటుంది.
- ఈసెట్ 2024 తుది విడత కౌన్సెలింగ్ జులై 15 నుంచి 25 వరకు జరుగుతుంది. జూలై 21వ తేదీన తుది విడత సీట్లను కేటాయిస్తారు
- జూలై 21 నుంచి 23 మధ్యన విద్యార్థులు రిపోర్టింగ్ చేయాలి.
- జులై 24న స్పాట్ ప్రవేశాలకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేస్తారు. జులై 30వ తేదీకి స్పాట్ అడ్మిషన్లు పూర్తవుతాయి.

**తెలంగాణ పాలిసెట్ 2024 కౌన్సెలింగ్ షెడ్యూల్**

- జూన్ 20 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది
- జూన్ 22 నుంచి తొలి విడత వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు
- తొలివిడత సీట్ల కేటాయింపు జూన్ 30న ఉంటుంది
- పాలీసెట్ చివరి విడత కౌన్సెలింగ్ జులై 7న మొదలై 16వ తేదీతో ముగుస్తుంది.
- జులై 15 నుంచి పాలిటెక్నిక్ డిప్లొమా విద్యా సంవత్సరం మొదలవుతుంది
- జులై 21 నుంచి 24 వరకు అంతర్గత స్లైడింగ్ ప్రక్రియ నిర్వహిస్తారు.

**జూన్ 3 నుంచి తెలంగాణ టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు..**

తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3వ తేదీ నుంచి జూన్ 13వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. రూ.50 ఆలస్య రుసుముతో పరీక్ష తేదీకి రెండు రోజుల ముందు వరకు పరీక్ష ఫీజు చెల్లించే అవకాశం కల్పించారు.

**తెలంగాణ పదో తరగతి 2024 అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల టైం టేబుల్..**

| | |
|---|---|
| జూన్ 3వ తేదీ | తెలుగు, ఫస్ట్ ల్యాంగ్వేజ్‌లో కాంపోజిట్‌కోర్సు-1, కాంపోజిట్ కోర్సు-2 పరీక్షలు |
| జూన్ 5వ తేదీ | సెకండ్ ల్యాంగ్వేజ్ |
| జూన్ 6వ తేదీ | ఇంగ్లిష్ |
| జూన్ 7వ తేదీ | గణితం |
| జూన్ 8వ తేదీ | భౌతికశాస్త్రం |
| జూన్ 10వ తేదీ | జీవశాస్త్రం |
| జూన్ 11వ తేదీ | సాంఘికశాస్త్రం |
| జూన్ 12వ తేదీ | ఓఎస్ఎస్‌సీ ప్రధాన భాష (సంస్కృతం, అరబిక్) పేపర్-1 |
| జూన్ 13వ తేదీ | ఓఎస్ఎస్‌సీ ప్రధాన భాష (సంస్కృతం, అరబిక్) పేపర్-2 |



**టీటీడీ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లు..**

తిరుమల తిరుపతి దేవస్థానం- టీటీడీ నుంచి జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నోటిఫికేషన్ ద్వారా తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల, శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో 2024 - 25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు కల్పిస్తారు.

మే 15వ తేదీ నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమవుతుంది. మే 31 దరఖాస్తులకు చివరితేదీ. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

**దరఖాస్తు విధానం :**

https://admission.tirumala.org వెబ్ సైట్ లో టీటీడీ ఆధ్వర్యంలోని రెండు జూనియర్ కళాశాలల్లో ఉన్న గ్రూప్‌లు, అందుబాటులో ఉన్న సీట్లు, ప్రవేశానికి అర్హతలు, సీట్ల భర్తీ విధానం, మార్గదర్శకాలు తదితర వివరాలు కనిపిస్తాయి. విద్యార్థులు నమోదు చేసిన వివరాల ప్రకారం గడువు ముగిశాక వారి ప్రతిభ, రిజర్వేషన్ ఆధారంగా ఆయా కాలేజీల్లో సీటు కేటాయించి, విద్యార్థులకు ఎస్ఎమ్ఎస్ పంపుతారు.



**జూన్ రెండోవారంలో ఎంబీబీఎస్ అడ్మిషన్ల ప్రక్రియ**

జూన్ రెండో వారంలో ఎంబీబీఎస్ అడ్మిషన్ల ప్రక్రియ మొదలవుతుంది. 2024-25 విద్యా సంవత్సరంలో కొత్తగా వైద్య కళాశాలల్లో అడ్మిషన్లకు పూర్తిస్థాయి అనుమతులను ఇవ్వనున్నారు. కొత్త కాలేజీలతోపాటు ఉమ్మడి రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో తెలంగాణ విద్యార్థులకు అదనంగా సీట్లు అందుబాటు లోకి వచ్చే అవకాశముంది. తెలంగాణలో ములుగు, గద్వాల, నారాయణపేట, నర్సంపేట, మెదక్, భువనగిరి, కుత్బుల్లాపూర్, మహేశ్వరంలలో కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు ఎన్ఎంసీ ప్రాథమిక అనుమతిచ్చింది. వీటి అనుబంధ ఆసుపత్రులలో వచ్చే విద్యా సంవత్సరం నాటికి సీట్లు పెరిగే అవకాశం ఉంది.

**తెలంగాణ పాఠశాలల అకడమిక్ క్యాలెండర్**

1 నుంచి 10వ తరగతులకు సంబంధించి తెలంగాణ పాఠశాలల అకడమిక్ క్యాలెండర్‌ను విద్యా శాఖ విడుదల చేసింది. దీనిప్రకారం ఈ విద్యాసంవత్సరంలో మొత్తం 229 రోజులు స్కూళ్లు పని చేస్తాయి.

- పాఠశాలలు 2024 జూన్ 12న ప్రారంభమై.. 2025 ఏప్రిల్ 23న ముగియనున్నాయి.
- 2025 ఏప్రిల్ 24 నుంచి 2025 జూన్ 11 వరకు అంటే 49 రోజులు వేసవి సెలవులు ఉంటాయి.
- 2024 అక్టోబర్ 2 నుంచి 14 వరకు పాఠశాలలకు దసరా సెలవులు ఇస్తారు.
- 2025 జనవరి 13 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు.
- ప్రతి రోజు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు 5 నిమిషాలు యోగా, మెడిటేషన్ క్లాసులు నిర్వహిస్తారు.
- ఫార్మేటివ్ అసెస్‌మెంట్ (FA)-1 ఎగ్జామ్స్ ను 2024 జూలై 31 లోగా, ఫార్మేటివ్ అసెస్‌మెంట్ (FA)-2 పరీక్షలను 2024 సెప్టెంబర్ 30 లోగా, సమ్మేటివ్ అసెస్‌మెంట్ (SA)-1 పరీక్షలను 2024 అక్టోబర్ 21 నుంచి అక్టోబర్ 28 వరకు, ఫార్మేటివ్ అసెస్‌మెంట్ (FA)-3 పరీక్షలను 2024 డిసెంబర్ 12 లోపు, ఫార్మేటివ్ అసెస్‌మెంట్ (FA)-4 పరీక్షలను 2025 జనవరి 29 లోపు, సమ్మేటివ్ అసెస్‌మెంట్ (SA)-2 పరీక్షలను 2025 ఏప్రిల్ 9 నుంచి 2024 ఏప్రిల్ 29 వరకు (1 నుంచి 9 తరగతులకు), ప్రీ ఫైనల్ (10వ తరగతి) పరీక్షలను 2024 ఫిబ్రవరి 28లోపు, బోర్డు పరీక్షలను 2025 మార్చి నెలలో నిర్వహిస్తారు.

**తెలంగాణ ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ షెడ్యూల్**

తెలంగాణలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీఎస్ ఎప్‌సెట్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల చేశారు. జూన్ 27వ తేదీ నుంచి ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రక్రియ మొదలవుతుంది. ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రక్రియ మొత్తం మూడు విడతల్లో జరగనుంది.

- జూన్ 30 నుంచి విద్యార్థులు మొదటి విడత వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి.
- జులై 12వ తేదీన మొదటి విడత ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు ఉంటుంది.
- జులై 19 నుంచి ఇంజినీరింగ్ రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తారు.
- రెండో విడత సీట్ల కేటాయింపు జులై 24వ తేదీన జరగనుంది.
- తుది విడత కౌన్సెలింగ్‌ను జులై 30 వతేదీన నిర్వహించి, ఆగస్టు 5వ తేదీన చివరి సీట్ల కేటాయింపు చేపడతారు.
- ఆగస్టు 12 నుంచి ఇంటర్నల్ స్లైడింగ్ ప్రక్రియను చేపట్టనున్నారు. దీనిని ఆన్‌లైన్‌లో కన్వీనర్ ద్వారా చేపడతారు.
- ఆగస్టు 16న ఇంటర్నల్ స్లైడింగ్ సీట్ల కేటాయింపు ఉంటుంది.
- ఆగస్టు 17న స్పాట్ అడ్మిషన్లకు మార్గదర్శకాలు విడుదల చేస్తారు.

**ఓఎంఆర్ పద్ధతిలో గ్రూప్ 1 ప్రిలిమ్స్..**

తెలంగాణలో గ్రూప్ 1 ప్రిలిమ్స్‌ను ఆన్‌లైన్‌లో నిర్వహించాలని భావించినప్పటికీ 4 లక్షలకుపైగా దరఖాస్తులు రావడంతో ఇంత మందికి ఆన్‌లైన్‌లో పరీక్షను నిర్వహించడం సాధ్యంకాదని, ఒక్కరోజులోనే పరీక్షను పూర్తి చేసేందుకు ప్రిలిమ్స్‌ను ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించాలని టీజీపీఎస్సీ నిర్ణయించింది.

- గ్రూప్ 1 ప్రిలిమ్స్ హాల్‌టికెట్లు జూన్ 1 నుంచి వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచుతారు.
- ప్రిలిమ్స్ అనంతరం మెయిన్ పరీక్షలు అక్టోబరు 21న ప్రారంభంకానున్నాయి. మెయిన్ పరీక్షలు మొత్తం 7 పేపర్లకు జరుగుతాయి.
- ప్రిలిమినరీ పరీక్షలో జోన్లవారీగా పోస్టుల సంఖ్యకు అనుగుణంగా 1:50 నిష్పత్తిలో మెయిన్ పరీక్షకు ఎంపిక చేస్తారు.

**అభ్యర్థులకు ముఖ్య సూచనలు..**

- గ్రూప్ 1 పరీక్ష సమయంలో వేలిముద్ర, ఫొటో బయోమెట్రిక్ తప్పనిసరిగా ఇవ్వాలని, ఇవ్వనివారిని అనర్హులుగా ప్రకటిస్తారు.
- అభ్యర్థులు పరీక్ష రోజు హాల్‌టికెట్ నంబరు, ఫొటో, పేరు, తండ్రి, తల్లి పేర్లు, పుట్టిన తేదీ, పరీక్ష కేంద్రం, జెండర్ వివరాలను ముద్రించిన ఓఎంఆర్ జవాబు పత్రం అందిస్తారు. ఇందులో ఏవైనా తప్పులుంటే వెంటనే ఇన్విజిలేటర్ దృష్టికి తీసుకెళ్లాలి. అప్పుడు వారు సాదా ఓఎంఆర్ పత్రాన్ని పొందాలి.
- జవాబుపత్రంలో జవాబులు గుర్తించేందుకు బ్లూ లేదా బ్లాక్ పెన్ను ఉపయోగించాలి.
- పరీక్ష పూర్తయిన తరువాత జవాబు పత్రాలను స్కానింగ్ చేసి, అభ్యర్థుల డిజిటల్ కాపీలు వెబ్‌సైట్లో పొందుపరుస్తారు.
- హాల్‌టికెట్‌తో పాటు అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు అంటే పాస్‌పోర్టు, పాన్ కార్డు, ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, ప్రభుత్వ గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్సు ఒరిజినల్ తీసుకురావాలి.
- పరీక్షకేంద్రానికి ఉదయం 9 గంటలకు చేరుకోవాలి. పరీక్ష కేంద్రం గేట్లు పది గంటలకు మూసివేస్తారు.
- అభ్యర్థుల బయోమెట్రిక్‌ను పరీక్ష కేంద్రంలో ఉదయం 9.30 నుంచి ప్రారంభిస్తారు. బయోమెట్రిక్ పూర్తయ్యేవరకు అభ్యర్థులెవరూ పరీక్ష కేంద్రం నుంచి బయటకు వెళ్లకూడదు.
- బయోమెట్రిక్‌లో ఫింగర్‌ప్రింట్ ఇబ్బంది ఎదురైతే.. అభ్యర్థి ఫొటో తీసుకుని, ఇంక్‌ప్యాడ్ ద్వారా వేలిముద్రను బయోమెట్రిక్‌గా తీసుకుంటారు.
- అభ్యర్థులు చేతులపై గోరింటాకు, టాటూలు వేసుకోరాదు
- టీఎస్పీయస్సీ గ్రూప్ 1కు దరఖాస్తులు చేసుకొన్న ఇన్ సర్వీసు ఉద్యోగులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ప్రిలిమినరీ పరీక్షలను కనీసం 2 నెలలు వాయిదా వేయాలని వినతి పత్రం అందజేశారు. దీంతో గ్రూప్ 1 పరీక్ష నిర్వహణపై అభ్యర్థుల్లో గందరగోళం నెలకొంది. దీనిపై స్పందించిన టీఎస్పీయస్సీ గ్రూప్ 1 పరీక్ష వాయిదా వేయబోమని, ఎట్టి పరిస్థితుల్లో నిర్వహిస్తామని వివరణ ఇచ్చింది.

# ఎగ్జిట్ పోల్స్ ఆధారంగా భారీగా బెట్టింగులు

- అత్యాశకు పోయి జీవితాలు పాడు చేసుకోవద్దు
- అప్పులు చేసి బెట్టింగులు చేస్తే జీవితాలు తారుమారు



పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో ఈ నెల 4న జరగనున్న ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలపై ఎగ్జిట్ పోల్స్ ఆధారంగా పలువురు భారీ బెట్టింగులతో ఒకరిపై ఒకరు సవాళ్లు విసురుకుని పరిస్థితి నెలకొంది. బుద్ధ వెంకన్న నాలుక కోసుకోవడానికి నేను రెడీ, నువ్వు కూడా సిద్ధమా? అంటూ ఆరా మస్తాన్‌కు బుద్ధా వెంకన్న ఛాలెంజ్ విసరగా ఇదే తరహాలో పలువురు టిడిపి వైసిపి నాయకులు తో పాటు భారీ బెట్టింగులు నిర్వహిస్తున్నట్లు పలువురు అంటున్నారు దీనిపై అంచనాలు తలకిందులు అయితే రామన్న ఎన్నికల ఫలితాలు అనంతరం కొందరి జీవితాలు నాశనం అయ్యే పరిస్థితి ఉందని బెట్టింగ్ ల జోలికి వెళ్ళవద్దని పలువురు పరిశీలకులు సలహాలు ఇస్తున్నారు. 2024 ఎగ్జిట్ ఫలితాల ఆధారంగా ఏపీలో కూటమి అధికారంలోకి రాకపోతే నాలుక కోసుకుంటానని బుద్ధా వెంకన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ ఆరా ఎగ్జిట్ పోల్స్ తప్పయితే ఆరా మస్తాన్ నాలుక కోసుకుంటారా అని సవాల్ విసిరారు.

**దేశంలోనే ఏపీలో ఉత్కంఠ**

దేశంలో సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తరువాత శనివారం సాయంత్రం పలు ప్రముఖ మీడియా, సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్ విడుదల చేశాయి. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి విజయం సాధిస్తుందని పలు సంస్థల ఎగ్జిట్ పోల్ సర్వేలో వచ్చింది.

ఎగ్జిట్ పోల్ ఫలితాలపై టీడీపీ నేత బుద్ధా వెంకన్న మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఏపీలో కూటమి అధికారంలోకి రాకపోతే నాలుక కోసుకుంటానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయవాడలో బుద్ధా వెంకన్న ఆదివారం నాడు మీడియాతో మాట్లాడుతూ ఆరా మస్తాన్ వైసీపీ గెలుస్తుందని ఫేక్ ఎగ్జిట్ పోల్స్ విడుదల చేశారని మండిపడ్డారు. వైసీపీ చెప్పినట్లు ఆరా మస్తాన్ ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఇచ్చారని ఆరోపించారు. ఒకవేళ ఏపీలో కూటమి అధికారంలోకి రాకపోతే తాను నాలుక కోసుకుంటా అన్నారు. ఒకవేళ కూటమి ప్రభుత్వం ఏర్పడితే ఆరా మస్తాన్ నాలుక కోసుకుంటాడా అని బుద్ధా వెంకన్న సవాల్ విసిరారు. ఎలాగూ ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసిన వైసీపీ నేతలు బెట్టింగ్ కాయటానికి ఫేక్ ఎగ్జిట్ పోల్స్ ప్రకటనలు ఇచ్చి ప్రజలతో మైండ్ గేమ్ ఆడుతున్నారని ఆరోపించారు.

**ఎగ్జిట్ పోల్ ఫలితాల వివరాలలో తేడాలు**

నేషనల్ ఛానల్స్ ఇండియా టుడే, మరిన్ని ప్రముఖ సంస్థలు కూటమి అధికారంలోకి వస్తుందని, ఎక్కువ మెజార్టీ వస్తుందని ఎగ్జిట్ పోల్ సర్వే ఫలితాలు వచ్చాయి. అయితే ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఆరా మస్తాన్‌తో ఫేక్ ఎగ్జిట్ పోల్ సర్వే ఫలితాలు ప్రకటించారు. తమకు సీట్లు వస్తున్నాయని తెలిసి, ఎన్నికల కౌంటింగ్ మేనేజ్ చేసే ఉద్దేశంతో జగన్, ఆయన టీమ్ సభ్యులు, సజ్జల రామక్రిష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి, విజయసాయిరెడ్డి లాంటి వ్యక్తులు కలిసి ఆరా మస్తాన్‌తో కలిసి ఫేక్ ఎగ్జిట్ పోల్ ఫలితాలు విడుదల చేశారు.

**డబ్బులు రాబట్టుకునేందుకే**

ఎన్నికల ఖర్చులను రాబట్టుకునేందుకు బెట్టింగ్ లపై ఆధారపడి తప్పుడు సర్వే రిజల్ట్స్ ఇస్తున్నారు. ఇది నిజమని ప్రజలు బెట్టింగ్స్ కాసి నష్టపోవద్దు. గతంలో విజయవాడ మాజీ ఎంపీ ఇచ్చిన సర్వేలు తలకిందులై కొందరు బలహీన సంఘటనలు ఉన్నాయని వాటిని గుర్తిరిగి అనవసరమైన బెట్టింగులకు వెళ్లి ఇప్పటివరకు కాయ కష్టం చేసి సంపాదించుకున్న సొమ్ము నగదులను బెట్టింగ్ల ద్వారా పోగొట్టుకొని తద్వారా ఆత్మహత్యలకు పాల్పడవద్దని పలువురు హెచ్చరిస్తున్నారు దీనిపై పోలీసు అధికారులు దృష్టి సారించడంతోపాటు పలుమార్లు పదేపదే వివరిస్తున్నప్పటికీ బెట్టింగ్ దారులకు మాత్రం పరిస్థితి అర్థం కావడం లేదు. ఆస్తిపరులైతే ఇబ్బంది లేదు కానీ దీనికోసం అప్పులు చేసి బెట్టింగ్లు క్యాసినట్లయితే జీవితాలు కోల్పోయే పరిస్థితులు నెలకొంటాయని నీటిపై తగు జాగ్రత్తలు పాటిస్తూ అత్యాశకు పోయి జీవితాలు పాడు చేసుకోవద్దని మేధావి వర్గం హెచ్చరిస్తుంది.

## గొడవలకు పోతే కఠిన శిక్షలు ఉంటాయి



వినుకొండ, మేజర్‌న్యూస్ పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో సార్వత్రిక ఎన్నికలు పురస్కరించుకొని ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో పల్నాడు జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉన్న నేపథ్యంలో పట్టణంలోని వర్తక వ్యాపారాలను సకాలంలో మూసివేయాలని వినుకొండ పట్టణ సీఐ సాంబశివరావు వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో వినుకొండ పట్టణ సీఐ మాట్లాడుతూ పల్నాడు జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ ఆదేశాల ప్రకారం పల్నాడు జిల్లాలో 144 సెక్షన్ మరియు పోలీస్ 30 యాక్ట్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఎక్కడ గుమి గుడి ఉండకూడదని తెలియజేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ఎవరు గొడవలకు పోవద్దని గొడవలకు పోతే ఎన్నికల నేపథ్యంలో కఠిన శిక్షలు ఉంటాయని తెలియజేశారు.

## అధికారులతో రిటర్నింగ్ అధికారి సమావేశం



వినుకొండ, మేజర్‌న్యూస్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి అధ్యక్షతన పొలిటికల్ పార్టీ కంటెస్టింగ్ క్యాండి డేట్, ఇండిపెండెంట్ మరియు ఛీఫ్ ఎజెంట్ల సమక్షంలో కౌంటింగ్ ప్రక్రియ గురించి ఆదివారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో నాలుగో తారీఖున నర్సరావుపేట కాకాని గ్రామం జెఎన్టియు నందు జరుగు కౌంటింగ్ ప్రక్రియ గురించి, మరియు గ్రామాల్లో చేయవలసిన పనుల గురించి అధికారులకు వివరించారు. వీఆర్వోలు గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సం ఘటన జరగకుండా చూడాలని తెలియ జేసారు. కౌంటింగ్ ప్రక్రియ తరువాత ఎటు వంటి ఊరేగింపులు, సంబరాలు చేసుకో కుండా చూడాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని బైండవర్ చేయడం, బైండవర్ ఉల్లంఘించిన వారి పట్ల తదుపరి చర్యలు తీసుకోవడం చేయాలన్నారు. 144 సెక్షన్ కఠినం గా అమలు చేయడంలో పోలీస్ వ్యవస్థ కఠినంగా ఉండాలని తెలియజేశారు. టపాసులు ఎక్కడా అమ్మకాలు జరగకుండా చూడాలి అన్నారు. ఈ సమావేసము నందు రిటర్నింగ్ అధికారి, వినుకొండ తహశీల్దారు, ఐదు మండలముల డిప్యూటి తహశీల్దార్లు, అడిషనల్ ఎస్పీ, డి.ఎస్.పి, సిఐలు పాల్గోనడమైనది.

# జాలల పాలెం గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు







వినుకొండ, మేజర్‌న్యూస్: మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్, వినుకొండ జూని యర్ సివిల్ జడ్జి ఎమ్ మహతి న్యాయవాదులతో కలిసి జాలలపాలెం గ్రామములో ఆదివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. విజ్ఞాన సదస్సుకు వినుకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ ఎమ్ వి నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సు లో న్యాయమూర్తి ఎమ్ మహతి మాట్లాడుతూ ఘన పదార్థాల వ్యర్థాల నిర్వ హణ గురించి అవగాహన కల్పించారు. పొడి వ్యర్థాలు, తడి వ్యర్థాల గురించి అవగాహన కల్పిం చారు. వంటింటి నుంచి మరియు గార్డెన్ నుంచి ఉత్పత్తి అయ్యే వ్యర్థాలు, మిగిలిపోయిన ఆహారాన్ని మొత్తం తడి వ్యర్థాలుగాను, ప్లాస్టిక్ మరియు పేపర్ వ్యర్థాల్ని పొడి వ్యర్థాలు గాను, గడువు ముగిసిన మందులు ఉపయోగిం చిన పెయింట్, డ్రమ్స్, బ్యాటరీలు, సిరంజిలు, మరియు గాజు వస్తువులు, సానిటరీ వేస్టు ఇంట్లోనే ప్రమాదకరమైన వ్యర్థాలుగా ఎలా వేరు వేరుగ విభజించాలో వివరిం చారు. అలాగే ప్లాస్టిక్ బాటిల్స్ ను ఎలా రీసైక్లింగ్ చేయాలో వివరిం చారు. వ్యర్థాలను వేరు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఇలా చేయడం వలన పరిసరాల పరిశుభ్రతతో పాటు తక్కువ కాలు ష్యం, పర్యావరణ అనుకూలమైనది గా ఉంటుంది అని తెలియచేశారు. న్యాయ వాదులు లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలో వివరిస్తూ దానికి కావలసిన అర్హతలు గురించి వివరించా రు. ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే కోర్టు లోని లోక్ అదాలత్ నందు సంప్రదించి న్యాయ సహాయం పొందాలి అని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ పఠాన్ గౌస్ మొహిద్దీన్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ గాలి నాగరాజు, వి అమర్ బాబు, బి రామ్మోహన్ రావు, నలబోలు సోమశేఖర్, ఎం చంటి, కె రమేష్ బాబు, టి పుష్ప కుమార్, మరియు పోలీసులు, కోర్టు సిబ్బంది, పాల్గొని ఈ కార్య క్రమాన్ని నిర్వహించినారు.